క్లుప్తంగా

'ఐఏఎల్' సదస్సు పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న న్యాయవాదులు

ఖమ్మం లీగల్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర సదస్సు పోస్టర్లను సోమవారం ఖమ్మం కోర్టు ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఏఎల్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు మాట్లాడారు. ఈనెల 30, వచ్చే నెల 1న హనుమకొండలో రాష్ట్ర స్థాయి సదస్సు జరగనుందని తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా నుంచి న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

తిరుమలాయపాలెం: కేన్సర్‌తో బాధపడుతున్న మండలంలోని గోల్‌తండా పరిధిలోని జింకల గూడెంలో సయ్యద్ సైదాకు సయ్యదర్ మదార్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గ్రేటర్ ఇన్‌ఫ్రా సీఎండీ సయ్యద్ ఇమామ్ సోమవారం రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో చైర్మన్ సయ్యద్ సిలార్, ట్రస్ట్ ట్రెజరర్ సయ్యద్ సైదా, సయ్యద్ కరీం, సయ్యద్ మదార్, ఇమామ్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానం ప్రారంభం

కామేపల్లి: అయ్యప్ప మాలధారులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని సోమవారం మండలకేంద్రంలో ప్రారంభించారు. ప్రతీ ఏటా అయ్యప్ప మాలధారులకు 41 రోజుల పాటు నిత్య అన్నదానం చేయనున్నట్లు గురుస్వామి మంద్రు పుల్లయ్య తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, బ్రహ్మం, రమేష్, మురళి, రామారావు, హనుమంతు, భిక్షం, పుల్లయ్య, రాములు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

14న 'నేను నా ఖమ్మం'

ఖమ్మంమయూరిసెంటర్: అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజావిజయోత్సవాలకు పిలుపునిచ్చింది. ఈ నెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు జరిగే ఈ ఉత్సవాలను కేఎంసీలో ఘనంగా ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాటుచేస్తున్నారు. 14న 'నేను నా ఖమ్మం' పేరుతో స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టనున్నారు. నగరమంతా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, వీధులు శుభ్రం చేయించేలా సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.

కలెక్టర్‌పై దాడి హేయం

కూసుమంచి: వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలక్టర్ ప్రతీక్‌జైన్‌తోపాటు ఇతర అధికారులపై దాడి చేయడాన్ని రెవెన్యూ అధికారులు, సిబ్బంది తీవ్రంగా ఖండించారు. ఈమేరకు సోమవారం ఇన్‌చార్జి తహసీల్దారు కరుణశ్రీ, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్, ఇతర అధికారులపై దాడి హేయమని, దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వడం లేదు'

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు కేఎంసీ కార్యాలయంకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు అధికారులు సరైన గౌరవం ఇవ్వడంలేదని కార్పొరేటర్ రాపర్తి శరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికుల సమస్యలపై అధికారులను కలిసేందుకు వచ్చిన కార్పొరేటర్ అధికారులను కలిస్తే పట్టించుకోవడం లేదని, ఒకరి వద్ద నుండి మరొకరి వద్దకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ అధికారి ఏకవచనంతో మాట్లాడుతూ అగౌరవపరుస్తున్నారని ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీజ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆమె అలాంటి పరిస్థితులు మరోసారి ఉత్పన్నం కాకుండా చూసుకుంటామని తెలిపినట్లు సమాచారం.

కొనసాగుతున్న సర్వే



సర్వే తీరును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కూసుమంచి: ఇంటింటి సమగ్ర సర్వే మండలంలో ముమ్మరంగా కొనసాగుతోంది. సోమవారం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి పలు గ్రామాలను సందర్శించి సర్వేను పరిశీలించారు. మండలంలో మొత్తం 20,836 ఇళ్లకు గానూ సోమవారం నాటికి 3,377 ఇళ్లను సర్వే చేసినట్టు ఎంపీడీఓ తెలిపారు.

ఇక ట్రాఫికర్ లేదు..!

ఖమ్మం కమిషనరేట్‌కు మరో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ మంజూరు

- స్థలం కోసం అన్వేషిస్తున్న పోలీస్‌శాఖ
- పెరగనున్న ట్రాఫిక్ సిబ్బంది



వైరా రోడ్డులోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్



నగరంలోని పాత బస్టాండ్ కూడలిలో వాహనాల రద్దీ

ఖమ్మంక్రైం: ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో అత్యంత కీలకమైన ఖమ్మం నగరంలో రోజుకురోజుకు విస్తరిస్తుండటంతో దానికి అనుగుణంగా ట్రాఫిక్ రెండు రెట్లు అధికంగా పెరుగి ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాల్చింది. 20 ఏళ్ల క్రితం ఉన్న ట్రాఫిక్ సిబ్బందే తప్పా వారి సంఖ్య పెరగలేదు. దీంతో అదనపు పనిభారంతో సతమతవుతున్నారు. ప్రస్తుతం ఖమ్మం నగరంలో ఐదు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు ఉండగా ఒకే ఒక్క ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మాత్రమే ఉంది. దీంతో అన్ని పరిస్థితులను దృష్టిలో పెట్టుకోని పోలీస్ ఉన్నతాధికారుల కృషితో ఖమ్మం కమిషనరేట్‌లో అదనంగా మరో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానుంది.

స్థలాన్వేషణలో సిబ్బంది

నగరంలో ప్రధాన కూడలి అయిన కిన్నెర పాయింట్ వద్ద 20 ఏళ్ల క్రితం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటివరకు స్టేషన్ రోడ్డులోని మహిళా పోలీస్‌స్టేషన్ వెనుక ఆవరణలో ఉన్న భవనంలోనే చాలాకాలం పాటు కొనసాగించారు. ట్రాఫిక్‌స్టేషన్ నిర్మాణం అనంతరం అక్కడ నుంచి విధులు కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలను పెంచారే తప్పా అదే 110 సిబ్బంది సంఖ్యతోనే కొనసాగిస్తున్నారు. మంజూరైన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్-2ను అత్యంత రద్దీ ప్రధాన కూడలి అయిన త్రీటౌన్ ప్రాంతంలోని గాంధీచౌక్ ప్రాంతంలో ఏర్పాటు చేయటానికి పోలీస్ అధికారులు మొగ్గు చూపుతున్నారు. లేనిపక్షంలో చర్చికాంపౌండ్, ముస్తాఫా నగర్ ప్రాంతాలలో సైతం ఏర్పాటు చేయటానికి అవకాశం ఉంది. అయితే దీనిని నిర్మించటానికి స్థలాన్వేషణలో పోలీస్ శాఖ ఉంది.

త్వరలోనే ట్రాఫిక్ స్టేషన్-2



త్వరలోనే నగరంలో ట్రాఫిక్ స్టేషన్-2ను ఏర్పాటు చేయటానికి కసరత్తు చేస్తున్నాం. సీపీ సునీల్‌దత్ ప్రత్యేక చొరవతో నూతన స్టేషన్ ఏర్పాటు చేయటానికి కృషి చేస్తున్నాం. స్థల ఏర్పాటు కాగానే స్టేషన్ నిర్మాణానికి వెంటనే అనుమతి లభించే అవకాశం ఉంది. ఇప్పటికే దీనిపై రాష్ట్ర పోలీస్‌శాఖ సానుకూలంగా ఉంది.

– శ్రీనివాసులు, ట్రాఫిక్ ఏసీపీ

ఈ ప్రాంతాలతో..

నూతనంగా ఏర్పాటయ్యే ట్రాఫిక్ స్టేషన్-2 కింద త్రీటౌన్ ప్రాంతంలోని కాల్వొడ్డు ప్రాంతంలోని సగ భాగంతోపాటు, గాంధీచౌక్ నుంచి వెంకటగిరి వరకు, అదే విధంగా వన్‌టౌన్ ప్రాంతంలో ఒక్క వైరారోడ్డు తప్ప, స్టేషన్ రోడ్డు, జమ్మిబండ, ప్రధాన వ్యాపార కేంద్రాలైన కమాన్‌బజార్, కస్బాబజార్, చర్చి కాంపౌండ్, ముస్తాఫానగర్, బోనకల్ క్రాస్ రోడ్, జమ్మిబండ, ధ్వంసలాపురం వరకు రానున్నాయి. ఇప్పటికే ఉన్న ట్రాఫిక్‌స్టేషన్-1లో ఏదులాపురం నుంచి బైపాస్‌రోడ్డు, కాల్వొడ్డు నుంచి వైరా రోడ్, నూతన కలెక్టరేట్ ఉన్న వెంకటాయపాలెం వరకు, అదే విధంగా రఘునాథపాలెం వరకు ఉండనున్నాయి. నూతనంగా ఏర్పాటు చేయబోయ్యే ట్రాఫిక్ స్టేషన్ -2కు సుమారు 80 నుంచి 100 మంది వరకు సిబ్బందిని మంజూరుచేయనున్నారు. ఇప్పుడు ట్రాఫిక్ స్టేషన్-1కు ఉన్నట్లే సీఐ, ఇతర సిబ్బందిని స్టేషన్-2కు ఉండనున్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మంరూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల కళ్లల్లో ఆనందం చూడటానికి, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చినవెంకటగిరిలో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం చేయాలనే చెక్కుల రూపంలో నగదు ఇస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం కేవలం 27 రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా రూ.13వేలు కోట్లు రుణమాఫీ డిసెంబర్ మాసంలో పూర్తి చేస్తామన్నారు. మొదటి విడతగా 4.50 లక్షల ఇళ్లు పేదలకు అందిస్తామన్నారు. ప్రభుత్వం విద్యపెట్టి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన చేసిందని, పూర్తి పారదర్శకంగా 40 వేల మందికి ప్రమోషన్లు, బదిలీలు చేపట్టినట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 11వేలు 56 పోస్టులు భర్తీ చేసినట్లు, 40 శాతం మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ నర్సింహారావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, కళ్లెం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీల సేవలు అభినందనీయం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మంగాంధీచౌక్: సమాజాభివృద్ధిలో బ్రహ్మకుమారీల సేవలు అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం మౌంటు అబూ రాజస్థాన్ నుంచి విచ్చేసిన జాయింట్ అడ్మినిస్ట్రేటస్ హెడ్ ఆఫ్ బ్రహ్మకుమారీస్ రాజయోగిని సంతోష్ దీదీజీ వచ్చిన సందర్భంగా సోమవారం ఖమ్మం నగరంలోని బ్రహ్మకుమారి సంస్థలో నిర్వహించిన కార్యక్రమాన్ని మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్రహ్మకుమారీలు అరుణ, గీతా తదితరులు పాల్గొన్నారు.

కార్తీకపౌర్ణమి ఉత్సవాలకు ఆహ్వానం

ఖమ్మంగాంధీచౌక్: కార్తీక మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 15న నగరంలోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న సహస్ర దీపాలంకరణ(జ్యోతిర్లింగార్చన) కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు. భక్త బృందం అధ్యక్షులు మాడిశెట్టి మదన్, ఆలయ నిర్వహణ అధికారి చందూరు రామకోటేశ్వరరావు, అర్చకులు దాములూరి వీరభద్రరావు, దాములూరి కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

తప్పించుకునే ధోరణి విడనాడాలి

- కేఎంసీ గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ



సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మంమయూరిసెంటర్: సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలకు సరైన సమాధానం చెప్పకుండా అన్ని విభాగాలకు తిప్పడం సరికాదని, తప్పించుకునే ధోరణి విడనాడకుంటే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జ్ కేఎంసీ కమిషనర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులను హెచ్చరించారు. సోమవారం కేఎంసీ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వరద సహాయం అందలేదని పలువురు వినతులు ఇచ్చారు. నగదు రాలేదు అని అడిగితే అధికారులు తమను పలు విభాగాల చుట్టూ తిప్పుతున్నారని, సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని బాధితులు తెలిపారు. దీనిపై స్పందించిన ఆమె వెంటనే దీనికి పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. వరద బాధితుల కోసం కేఎంసీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు వరద సాయం కోసం దరఖాస్తు చేసుకున్న బోడా చామంతి నగదు పడలేదని అదనపు కలెక్టర్‌కు సమస్య తెలపగా ఆమె బ్యాంక్ ఖాతాపై పూర్తి విచారణ చేయించగా ఖాతాలో జమ అయినట్లు తెలిసింది. దీంతో బాధితులకు నగదు పడినట్లు వివరించారు.

రూ.4 వేలు జరిమానా..

వీడీవోస్ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణం వద్ద పని చేసే కార్మికులకు సంబంధించిన మానవ వ్యర్థాలను డ్రెయినేజీల్లోకి వదులుతున్నారని, దీంతో దుర్వాసన వస్తుందని స్థానికులు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీజ శానిటరీ సూపర్‌వైజర్‌ను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లిన సూపర్‌వైజర్ అపార్ట్‌మెంట్ యజమానికి రూ.4 వేలు జరిమానా విధించి, అక్కడ నిర్మించిన మరుగుదొడ్లను కూల్చివేయించారు.

భారత విద్యాగని అబుల్‌కలాం ఆజాద్



ఆజాద్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి, భారతరత్న భారత దేశ విద్యాగని మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కొనియాడారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మౌలానా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం అగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్-సాంకేతిక విద్యాసంస్థలకు ఆజాద్ పునాదులు వేశారన్నారు.పార్టీ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజి నాయక్, కార్పొరేటర్ రాపర్తి శరత్, చోటా బాబా, జిల్లా మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, నగర మైనారిటీ అధ్యక్షుడు షేక్ అబ్బాస్ బేగ్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, భమ్మిడి శ్రీనివాస్‌యాదవ్, నాయకులు వెంకటేశ్వరరావు, రజిభాయ్, వాసీం, నరసింహారావు, మహమూద్, ఫరీద్ ఖాద్రి, భూక్యా సురేష్‌నాయక్, గంగాధర్, రియాజ్, పర్వత శ్రీను, రాములు, స్వరూప, ప్రతిభారెడ్డి, చంద్రిక, లక్ష్మి పాల్గొన్నారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కామేపల్లి: ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కామేపల్లి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ విజయమాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు పరిధిలోని రైతులు పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని, సకాలంలో రెన్యువల్ చేసుకుని రైతులు అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు పోటీలు

నేలకొండపల్లి: బాలల దినోత్సవం సందర్భంగా పీయంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన డ్యాన్స్, పాటల పోటీలు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

కంటి వైద్యశిబిరం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని విన్‌ఫీల్డ్ హైస్కూల్‌లో వాసన్ ఐకేర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం కంటి పరీక్షలు నిర్వహించినట్లు డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్‌లు తెలిపారు. చూపు సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై సూచనలు చేశారన్నారు.

ఆర్‌ఐకు సన్మానం

తిరుమలాయపాలెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న లహరిని సోమవారం తహసీల్దార్ పివి.రామకృష్ణ ఇతర అధికారులు సన్మానించారు. బదిలీపై వెళ్లిన ప్రాంతంలో కూడా మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

వనసమారాధన



పూజలు నిర్వహిస్తున్న గురుస్వాములు

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని వాసవి భవన్ అయ్యప్ప స్వామి భక్తులు సోమవారం వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. నున్నా ఉదయ్ స్వామి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కె.కోటేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావు, వేముల విజయ్, పరుచూరి బ్రహ్మం, కొత్తా రవి, కూరపాటి సతీష్, పసుపులేటి రంగయ్య, ఆంజి, పసుపులేటి సతీష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, లక్కం ఏడుకొండలు, పేరాల గాంధీ, ఎస్.నరసింహారావు, పోలంపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్లకు శిక్షణ

ఖమ్మంమయూరిసెంటర్: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి రెండో దశలో ఎన్యూమరేటర్లు సేకరించాల్సిన వివరాలపై సోమవారం డీపీఆర్‌సీ భవనం సర్వే సూపర్‌వైజర్లు, కేఎంసీ ఆర్ఐలు శిక్షణ ఇచ్చారు. కేఎంసీలో సర్వేచేస్తున్న ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఇక సర్వేకు సంబంధించిన ఫారంలు కేఎంసీకి చేరకపోవడంతో సోమవారం కూడా ఎన్యూమరేటర్లకు వాటిని అందించలేదు. దీంతో మంగళవారం కూడా రెండో దశ సర్వే ప్రారంభయ్యే అవకాశం లేదని చర్చ సాగుతోంది.

ప్రమాదకరంగా ఉన్న డీబీ మార్పు

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మం రాపర్తినగర్: ఖమ్మం నగరంలోని బురహాన్‌పురంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సరఫరా వ్యవస్థపై 'సాక్షి' సోమవారం ప్రచురించిన కథనానికి ఆ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. రోడ్డు మలుపులో విద్యుత్ స్తంభానికి ప్రమాదకరంగా ఏర్పాటు చేసి ఉన్న డిస్ట్రిబ్యూషన్ బాక్సును ఆ స్థానం నుంచి తొలిగించి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎత్తు పెంచి ఏర్పాటు చేశారు. టౌన్-2 ఏడీఈ నాగార్జున పర్యవేక్షణలో టౌన్-2 ఏఈ రవికుమార్ సిబ్బందితో పనులు నిర్వహించారు. సాక్షి కథనంతో విద్యుత్ సమస్య పరిష్కారం కావటంతో ఆ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పనులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

యోగా టోర్నీలో ప్రతిభ



పతకాలతో క్రీడాకారులు

ఖమ్మం స్పోర్ట్స్: హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో నగరంలోని కేంద్రీయా విద్యాలయ సమితి పాఠశాల విద్యార్థులు సత్తా చాటుకున్నారు. జూనియర్ విభాగంలో బాసాని నవదీప్ ప్రథమస్థానం, పూసల యశ్వంత్ మూడోస్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా మరో క్రీడాకారుడు లక్ష్మిప్రణీత్ ఆరోస్థానంలో నిలిచాడు. ఈ మేరకు విద్యార్థులను యోగా మాస్టర్ కోదండరాం అభినందించారు.

కరాటే టోర్నీలో..



పతకాలు సాధించిన క్రీడాకారులు

గోవాలో ఈనెల 7నుంచి 10 వరకు జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఖమ్మంకు చెందిన మహబూబ్ కరాటే స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో బి.రేవంత్, కుమితె, కె.శ్రీమన్నారాయణ, బి.భానుపసాద్ స్వర్ణ, రజిత, కాంస్య పతకాలు సాధించారు. క్రీడాకారులను ఇండియాన్ గ్రాండ్ మాస్టర్లు ఇస్మాయిల్, ఇండియా చీఫ్ చంద్రశేఖర్, కరాటే మాస్టర్ మహబూబ్ అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపిక



విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో ఇటీవల అకాడమర్, టీచూక్ ప్లేస్‌మెంట్స్‌లో తమ కళాశాల విద్యార్థులు ఐదుగురు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్‌బిఐటీ, ఆర్జేసీ విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, కంపెనీల బాధ్యులు దివ్య, శశికుమార్, సాయి ప్రదీప్, టీపీఓ సునంద పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

నేలకొండపల్లి: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని పార్టీ జిల్లా కన్వీనర్ రామనాథం సోమవారం ఆవిష్కరించారు. నాయకులు నర్సింహాలు, పావులూరి వెంకటేశ్వరరావు, గోగినేని సీతారాంబాబు పాల్గొన్నారు.

ఆరోపణలు సరికాదు

ఖమ్మం మామిళ్లగూడెం: తమపై ఆరోపణలు చేయటం సరికాదని శ్రీసాయిగణేష్ నగర్‌వాసి పోట్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శ్రీసాయిగణేష్ నగర్‌కు చెందిన మధు, శోభ తమ కుమారుడు విద్యుదాఘాతంకు గురైన క్రమంలో తమ కాలనీ గ్రూపులో సాయం అందించాలని కోరగా దాతలు అందించిన నగదు మొత్తాన్ని బాబు చికిత్స పొందుతున్న ఆస్పత్రిలోఅందజేశామన్నారు. తమపై ఆరోపణలు చేసి తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా చేస్తున్నారని దీనిపై నాయస్థానానికి వెళ్లి చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జీఓ అమలుచేయాలి

ఖమ్మంరూరల్: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు, పాలేరు డివిజన్ ఇన్‌చార్జ వంగూరి ఆనందరావు తెలిపారు. సోమవారం మండలంలోని ముత్తగూడెంలో జరిగిన గ్రామసభలో నాయకులు కె.జనార్ధన్, లక్ష్మణ్, పి.వీరయ్య, సిహెచ్.ఉప్పయ్య, కోట గురుమూర్తి పాల్గొన్నారు.

వర్క్‌షాప్ ప్రారంభం

ఖమ్మం సహకారనగర్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 15 రోజుల పాటు నిర్వహించనున్న టాలీ వర్క్‌షాపును సోమవారం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ జి.పద్మావతి తెలిపారు. గట్టుపల్లి అఖిల్ టాలీ ప్రాముఖ్యత వివరించారు. అధ్యాపకులు రాజేష్, సునంద, సూర్యలక్ష్మీ పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

రఘునాథపాలెం: విద్యార్థులు పదోతరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అనుసరించాల్సిన మార్గాలను క్రమ తప్పకుండా పాటించి మంచి ఫలితాలు సాధించాలని కోయచలక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శిరీష అన్నారు. సోమవారం పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


జగన్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

- సంతాపసభలో మంత్రులు పొంగులేటి, తుమ్మల



సంతాపసభలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ మృతితో కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బల్లేపల్లిలో సోమవారం జగన్ సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడడమే కాక కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పి.నీరజతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, దొబ్బల సౌజన్య, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పల్లెబోయిన చంద్రం, జావీద్, బాలసాని లక్ష్మీనారాయణ, పొట్ల నాగేశ్వరరావు, చోటావిఎయా, మానుకొండ రాధాకిషోర్, సాధు రమేష్‌రెడ్డి, తుపాకుల ఎలగొండస్వామి, బొర్రా రాజశేఖర్, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లమల వెంకటేశ్వర్లు తదితరులు జగన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం మామిళ్లగూడెం: అదేవిధంగా జగన్ దశదిన కర్మ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బానోతు భద్రూనాయక్, కో కన్వీనర్లు జంగిపల్లి రవి తదితరులు నివాళులర్పించారు. వీరనారి మహిళామణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి విజయ, సహాయ కార్యదర్శి భవాని, అధికార ప్రతినిధి త్రివేణి, అఖిల్, కిషన్ నాయక్ ఉన్నారు.